# <u>పత్రికా ప్రకటన</u>

తేది.31.05.2018.

## <u>వేరు వేరు దొంగతనం కేసుల్లో 13 మంది నిందితుల అరెస్ట్</u>

### *12 కేసుల్లో సుమారు రూ.4 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.31.05.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంపై నిఘా ఏర్పాటు చేసి సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు, మోటారు సైకిళ్ళు దొంగతనాలు, బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడిన 12 కేసుల్లో 13 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>నిందితుల వివరాలు :</u>

1) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన రామానిసాయికుమార్ (19)
2) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన వక్కా మణి (19)
3) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన 15 సం॥ల జువనైల్
4) పటమటలంకకు చెందిన 16 సం॥ల జువనైల్
5) కృష్ణాజిల్లా పెరికేడు గ్రామానికి చెందిన తెర్లి రవీంధ్రబాబు అలియాస్ రవి (29)
6) గుణదలకు చెందిన పొగిరి శ్రీనివాస్ అలియాస్ శ్రీను (21)
7) భవానీపురానికి చెందిన షేక్ సుబానీ (24)
8) విధ్యాధరపురానికి చెందిన చెన్నుబోయిన అనిల్ సాగర్ అలియాస్ అనిల్ (19)
9) వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఎరసోని సువర్ణరాజు (19)
10) విద్యాధరపురానికి చెందిన 16 సం॥ల జువనైల్
11) వైఎస్ఆర్ కాలనీకి చెందిన పిల్లా భాస్కర్ (23) **(పరారీలో ఉన్న పాత నేరస్థుడు)**
12) కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన గోపిశెట్టి కళ్యాణ్ (21)
13) కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన పోరంకి సాంబశివరాజు అలియాస్ సిద్దు (21)

<u>సెల్‌ఫోన్‌లు మరియు మోటారు బైక్‌ల నలుగురు నిందితులు :</u>

1) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన రామానిసాయికుమార్ (19), 2) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన వక్కా మణి (19), 3) రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన 15 సం॥ల జువనైల్, 4) పటమటలంకకు చెందిన 16 సం॥ల జువనైల్ నలుగురు స్నేహితులు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నలుగురు దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. నలుగురు కలసి రాత్రి సమయంలో రోడ్లపై సెల్‌ఫోన్‌తో మాట్లాడుకుంటూ వెళ్ళే వారి వద్ద నుండి సెల్‌ఫోన్‌లను లాక్కుని మోటారు సైకిల్‌పై పారిపోవడంతో పాటు, రాత్రి సమయాల్లో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలతో దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో సత్యనారాయణపురం, సూర్యారావుపేట, గవర్నరుపేట మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ల పరిధిలో 4 సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు మరియు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 మరియు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 మోటారు సైకిళ్ళను మారుతాళాలతో దొంగిలించడం జరిగింది. నలుగురు వ్యక్తులను రామలింగేశ్వరనగర్ వద్ద సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్‌ఫోన్‌లు మరియు 4 మోటారు బైక్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>**చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు:**</u> కృష్ణాజిల్లా పెరికేడు గ్రామానికి చెందిన తెర్లి రవీంధ్రబాబు అలియాస్ రవి (29) చెడు వ్యసనాలకు అలవాటుపడి దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.

ఈ క్రమంలో ది.10.05.2018న ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో కరెంటు రీడింగ్ తీసుకోవాలనే నెపంతో ఒక ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళమెడలో ఉన్న బంగారు గొలుసును తెంచుకుని పారిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో గవర్నరుపేట రాజగోపాలాచారి వీధి వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి బంగారు నానుతాడు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు:</u>** గుణదలకు చెందిన పొగిరి శ్రీనివాస్ అలియాస్ శ్రీను (21) చెడు వ్యసనాలకు బానిసై దొంగతనం చేయాలని నిర్ణయించుకుని ది.11.03.2018న నక్కలరోడ్డు బస్‌స్టాప్ సమీపంలో సెల్‌ఫోన్ మాట్లాడుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోవడం జరిగింది. శ్రీనివాస్ గురించి అందిన సమాచారం మేరకు ఇతన్ని అరెస్ట్ చేసి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు:</u>** 1) భవానీపురానికి చెందిన షేక్ సుబానీ (24) **(పాత నేరస్థుడు)**, 2) విధ్యాధరపురానికి చెందిన చెన్నుబోయిన అనిల్ సాగర్ అలియాస్ అనిల్ (19), 3) వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఎరసోని సువర్ణరాజు (19), 4) విద్యాధరపురానికి చెందిన 16 సం॥ల జువనైల్ నలుగురు స్నేహితుడు. చిన్న వయసు నుండి మద్యం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడి దొంగతనం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ క్రమంలో ది.01.05.2018న ఇబ్రహీంపట్నం గుంటుపల్లి వద్ద ఆటోలో ప్రయాణిస్తూ తోటి ప్రయాణీకుడి వద్ద నుండి సెల్‌పోన్ లాక్కుని పారిపోవడం జరిగింది. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>రోబరీ కేసులో పరారీలో ఉన్న పాత నేరస్థుడు పిల్లా భాస్కర్ అరెస్ట్:</u>** <u>వైఎస్ఆర్</u> కాలనీకి చెందిన పిళ్ళా భాస్కర్ రోబరీ కేసులో పాత నేరస్థుడు. 2017 సం॥లో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసులో సిసిఎస్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఆ కేసులో నాలుగవ నిందితుడిగా ఉన్న భాస్కర్ అప్పటి నుండి పరారీలో ఉండగా నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ఇతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

**<u>సెల్‌ఫోన్ దొంగతనం చేసిన ముగ్గురు నిందితులు:</u>** 1) కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన గోపిశెట్టి కళ్యాణ్ (21), 2) కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన పోరంకి సాంబశివరాజు అలియాస్ సిద్దు (21)లు ముగ్గురు స్నేహితులు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితులు డబ్బు కోసం ది.06.02.2018న బాలాజీనగర్ 3వ లైనులో ఉదయం సమయంలో నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళ వద్ద నుండి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోవడం జరిగింది. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.31.05.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంపై నిఘా ఏర్పాటు చేసి సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు, మోటారు సైకిళ్ళు దొంగతనాలు, బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడిన 12 కేసుల్లో 13 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>ప్రజలకు గమనిక :</u>**

ప్రజలు ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకుంటే సంఘంలో జరిగే పలు రకాల నేరాలను ప్రజా సహకారంతో అరికట్టవచ్చు. ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కావున ప్రతి వాణిజ్య సముదాయాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల వద్ద లోపల మరియు వెలుపల హై రెసెల్యూషన్ సామర్థ్యం కలిగిన సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ముఖ్యంగా రాత్రి సమయాల్లో అవి పని చేసే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ముఖ్యంగా ఆ ప్రాంతంలో సీసీ కెమేరాల నిఘా ఉందని తెలిస్తే నేరస్తులు కూడా నేరం చేసేందుకు సాహసించరు. నేరస్తులను పట్టుకునేందుకు, నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమేరాలు కీలకపాత్ర పోషిస్తాయి.

--xx--